# ప్రజలే బీఆర్ఎస్‌కు బలం, బలగం


గుమ్మడిదల: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించండి
- నేడు నిధుల వరదతో అభివృద్ధి పరుగులు
- అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు
- గుమ్మడిదల మండలంలో రూ.10.81 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

గుమ్మడిదల, అక్టోబర్ 3: బీఆర్ఎస్‌కు ప్రజలే బలం, బలగమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు బ్రహ్మరథంపట్టి హ్యాట్రిక్ విజయాన్ని అందించి గులాబీ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. స్వరాష్ట్రంలో నిధుల వరదతో అభివృద్ధి పరుగుల తీస్తూ మోడల్ గ్రామపంచాయతీలుగా మారుతున్నాయన్నారు. మంగళవారం గుమ్మడిదల మండలంలోని వీరారెడ్డిపల్లి, కానుకుంట, కొత్తపల్లి, మంభాపూర్, గుమ్మడిదల, బొంతపల్లి, వీరన్నగూడెం, దోమడుగు, అన్నారం గ్రామ పంచాయతీల పరిధిలో ఒక్కరోజే రూ.10.81 కోట్లతో పూర్తయిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి పలు గ్రామాల ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు ఘనస్వాగతం పలికి, ర్యాలీగా తరలివెళ్లారు. అడుగడునాస్వాగతాలు, గజమాలతో, శాలువాలతో సన్మానాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం బంగారు తెలంగాణగా ఆవిర్భవించిందన్నారు. నేడు ప్రతి పల్లె, మారుమూల గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఇటీవల ప్రవేశపెట్టిన బీసీ బంధు, గృహలక్ష్మి పథకాల ద్వారా పేదలకు ఉపాధి, సొంతింటి కల సాకారమవుతుందన్నారు. అన్నివర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ప్రజలను కోరారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో అభివృద్ధితో మోడల్ నియోజకవర్గంగా, మోడల్ గ్రామ పంచాయతీలుగా రూపుదిద్దుకున్నాయని తెలిపారు. అభివృద్ధిని చూసి, సంక్షేమ ఫలాలను చూసి నియోజకవర్గ ప్రజలు మరోమారు పటాన్‌చెరు నియోజకవర్గంలో గులాబీజెండాను ఎగురవేయాలని కోరారు. తనకు హ్యాట్రిక్ విజయన్ని అందించి అభివృద్ధికి దోహదపడాలని ప్రజలను కోరారు. ప్రతిపక్షాల పార్టీల మాయమాటలకు మోసపోవద్దని సూచించారు. నమ్మితే గోసపడడమే కాకుండా అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్దిప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ మంజుల వెంకటేశ్‌గౌడ్, జడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏఈపీఆర్ మల్లేశ్, సర్పంచ్‌లు చిమ్ముల నర్సింహారెడ్డి, ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, మేడిపల్లి మురళీ, మమతావేణు, కంజర్ల శ్రీనివాస్, సుంకరేణుక, దీపానరేందర్‌రెడ్డి, బేకునీలమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, సద్దివిజయభాస్కర్‌రెడ్డి, తిరుమలవాసు, నరేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు మహ్మద్‌హుస్సేన్, నాయకులు మొగులయ్య, మడపతి గణేశ్, చంద్రశేఖర్, సంగం శేఖర్‌గౌడ్, నరహరి, తూపాకుల రాజు, ఎంపీటీసీలు పార్వతమ్మ, లక్ష్మి, నాగేందర్‌గౌడ్, పద్మా కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## రూ.10.81 కోట్లతో ప్రారంభించిన పనులు

ముందుగా వీరారెడ్డిపల్లిలో రూ.30 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్లు, యూజీడీ పనులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం కానుకుంటలో రూ.49.70 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్లు, యూజీడీ పనులు ప్రారంభించి, రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. కొత్తపల్లిలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన, రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమైఖ్య భవనం, రూ.10 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. మంభాపూర్‌లో రూ.73 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్లు, రూ.13 లక్షలతో నిర్మించిన ముదిరాజ్ కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. రూ.15 లక్షలతో ఆధునీకరించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. గుమ్మడిదలలో రూ.40 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. రూ.15 లక్షలతో పూర్తి చేయనున్న సీసీ రోడ్లు, యూజీడీ పనులకు శంకుస్థాపన చేశారు. బొంతపల్లిలో రూ.3 కోట్ల 87 లక్షలతో పూర్తి చేసిన నూతన పంచాయతీ భవనం, కుర్మసంఘం ఆత్మగౌరవ భవనం, బీసీ కమ్యూనిటీహాల్‌ను, అయ్యప్పగుడి వరకు సీసీ రోడ్డు, బతుకమ్మ ఘాట్, ఫార్మేషన్ రోడ్లు, సీసీ రోడ్లు, యూజీడీ పనులను, ఎస్సీ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు. రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. వీరన్నగూడెంలో రూ.70 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని, రూ.35 లక్షలతో పూర్తి చేసిన యూజీడీ, సీసీ రోడ్లను ప్రారంభించారు. రూ.15 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. దోమడుగులో రూ.84.50 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీహాల్, యూజీడీ, సీసీ రోడ్లను ప్రారంభించారు. అన్నారంలో రూ. 2 కోట్ల 7 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్లు, ఆసీర్‌ఖానాను ప్రారంభించారు.


గుమ్మడిదల: అన్నారంలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## 'ఆత్మగౌరవానికి, అహంకారానికి మధ్య పోటీ'


ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బుసారెడ్డిపల్లి వాసులు

మునిపల్లి, అక్టోబర్ 3: వచ్చే ఎన్నికల్లో అందోల్ నియోజకవర్గంలో ఆత్మగౌరవానికి, అహంకారానికి మధ్య ఎన్నికలు జరుగనున్నాయని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మంగళవారం మునిపల్లి మండలంలో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బుసారెడ్డిపల్లి, తక్కడపల్లి గ్రామాలతోపాటు వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందోల్‌లో బీఆర్ఎస్‌కు తిరుగులేదని, ఆత్మగౌరవాన్ని గెలిపించుకునేందుకు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. అందోల్ నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులతో అడ్డుకట్టలు వేస్తూ, అభివృద్ధిని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు.


## అథ్లెటిక్స్ జాతీయస్థాయి పోటీలకు

# శ్రీనివాస్ జాదవ్

నర్సాపూర్, అక్టోబర్ 3: మాస్టర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ అథ్లెటిక్స్ జాతీయస్థాయి పోటీలకు నర్సాపూర్ మండలం నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ జాదవ్ ఎంపికయ్యాడు. ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలి క్రీడా ప్రాంగణంలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్ గేమ్స్ అండ్ అథ్లెటిక్స్ పోటీలో పాల్గొన్న శ్రీనివాస్‌జాదవ్ డిస్కస్ త్రోలో బంగారు పతకం, షాట్ పుట్‌లో వెండి పతకం సాధించాడు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఎల్ శ్రీనివాస్‌జాదవ్‌ను జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయస్థాయికి ఎంపిక కావడంపై మండల విద్యాధికారి బుచ్చానాయక్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.


గోల్డ్ మెడల్ అందుకుంటున్న శ్రీనివాస్‌జాదవ్

# సీఎం కేసీఆర్‌ది ప్రజారంజక పాలన


లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

పాపన్నపేట, అక్టోబర్ 3: తెలంగాణ అభివృద్ధి కేవలం సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమవుతుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆమె పాపన్నపేట మండల పరిధిలోని బాచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన 48 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించి, లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని తెలిపారు. అన్ని గ్రామాల్లో రోడ్లు, శ్మశాన వాటికలు, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన ఘనత కేవలం కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. మెదక్‌లో ఈ నెల 5న మెడికల్ కాలేజీకి భూమి పూజ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఘణపూర్ ఆనకట్ట ఎత్తు పెంచడంతో పాటు ఎఫ్ఎన్ఎంఎన్ కెనాళ్ల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబాద్‌కు తరలించే సింగూర్ నీటిని కేవలం ఇక్కడి ప్రాంతానికే కేటాయించే విధంగా సీఎం కేసీఆర్ జీవో జారీ చేసిన విషయం గుర్తు చేస్తూ మంజీరా నదిలో చెక్‌డ్యాంలు కట్టి నీటిని నిల్వ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఆరు హామీలు అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, సాధ్యం కాని హామీలను ప్రజలు నమ్మరని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆమె కోరారు. తమను మళ్లీ గెలిపిస్తే బాచారంలో ఫంక్షన్‌హాల్ నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకు ముందు పాపన్నపేటలో రైతులకు అవసరమయ్యే పరికరాలను అద్దెకిచ్చే కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఏడుపాయల చైర్మన్ బాలాగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, గడీల శ్రీనివాస్‌రెడ్డి, పాపన్నపేట, కుర్తివాడ, బాచారం గ్రామాల సర్పంచ్‌లు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, స్రవంతి శ్రీనివాస్, వెంకట్, రాములు, మాజీ ఎంపీపీ పవిత్రాదుర్గయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుమ్మరి జగన్, మల్లేశం, దుర్గయ్య, సీనియర్ నాయకుడు చంద్రం, బాబాగౌడ్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


బాచారంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి